
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 283 | ఆదివారం 3 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# ఆంధ్రాలో క్రికెట్ రూపురేఖలు మారుస్తాం

## వైభవంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నామినేషన్లు

## కేశినేని శివనాథ్ సానా సతీష్ బాబు నామినేషన్ దాఖలు

## ఏకగ్రీవంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలు

## ఆగస్టు 16న అధికారిక ప్రకటన

**అంకుశం ప్రతినిధి అమరావతి ఆగస్టు 3**

ఆంధ్రాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న క్రికెటర్లు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి లక్ష్యంగా ధ్యేయంగా రాబోవు రోజుల్లో పని చేస్తామని క్రికెట్ రూపురేఖలు మారుస్తామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యదర్శిగా మళ్లీ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా అంకుశం ప్రత్యేక ప్రతినిధులతో సానా - మిగతా2లో







# కేశినేని శివనాథ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సానా సతీష్ బాబు

## నిత్యం ఆరోగ్యంగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలి : సానా సతీష్ బాబు ఆకాంక్ష



**అంకుశం ప్రతినిధి విజయవాడ ఆగస్టు 3**

నిత్యం ఆరోగ్యంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విజయవాడ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఇటువంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని ప్రజలకు సేవ చేయాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆకాంక్షించారు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్కు సానా సతీష్ బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు విజయవాడ పార్లమెంటు సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేసినేని శివనాథ్ జన్మదిన వేడుకలు విజయవాడ పట్టణంలో వైభవంగా జరిగాయి విజయవాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఎంపీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానాసతీష్ బాబు నాయకత్వంలో పెద్ద ఎత్తున ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు విష్ణు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయకుమార్ కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గోవింద్ రెడ్డి మాజీ కార్యదర్శి రమేష్ కడప జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి కార్యదర్శి రెడ్డి ఇతర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ఎంపీ కే సినేని చిన్నిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఇటువంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు

# విశాఖ కీర్తి ప్రతిష్టలను ఖండాంతరాలలో చాటాలి

## విశాఖ నగర పోలీస్ కమీషనర్ శంక బ్రత బాగ్చి




**(అంకుశం, విశాఖపట్నం, ఆగస్టు 3)**

ఆకాశమే హద్దుగా వావ్ అథ్లెట్స్ తమ ప్రతిభతో విశాఖ కీర్తి ప్రతిష్టలను ఖండాంతరాలలో చాటాలని విశాఖ నగర పోలీస్ కమీషనర్ డా. శంఖ బ్రత బాగ్చి పిలుపు నిచ్చారు.దాతలు ఆర్థిక సహకారమందించి చేయూతనిస్తే ఎంతోమంది తమ ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. మురళీనగర్, వనితా వాకర్స్ భవన్ లో వావ్ ఏర్పాటు చేసిన సభలో అయన ముఖ్య అతిధిగా పాల్గొని ఇటీవల 'మలేసియా', శ్రీలంక" లలో జరిగిన ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప 2025" లో పాల్గొని స్వర్ణ, కాంశ్య, రజత పతకాలను సాధించిన వావ్ అథ్లెట్స్ ఎం.రామారావు, కె.బి.వి. ఎం.కృష్ణ ప్రసాద్, కె.పూర్ణిమ, కె. మాత్స్య కొండ లకు ప్రశంసా పత్రాలను, మెమోంటోలను అందజేసి, తన శు భాభినందనలు తెలిపారు.

గౌరవ డాక్టరేట్ పురస్కార గ్రహీత,వావ్ ఛీఫ్ పేట్రన్, ప్రముఖ సామాజికవేత్త డా.కమల్ బయిద్ ను, నూతన ట్రస్టీలు సుబోద్ కుమార్, కపిల్ అగర్వాల్, వావ్ అధ్యక్షుడు డా.మంగ వరప్రసాద్, కార్యదర్శి సుధాకర్, కోశాధికారి ఎం.రామారావు, కో-ఆర్డినేటర్ సీ హెచ్. శ్రీనివాసరాజు, పీఆర్ఓ వంశీ చింతలపాటి, వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ కె. ద్వారకానాథ్, వైశాఖీ స్పోర్ట్స్ కార్యదర్శి పి.ఎస్.ఎన్.రాజు, వనితా వాకర్స్ అధ్యక్షులు పి.ప్రభావతి లకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను శంక బ్రత బాగ్చి అందించి ఘనంగా సత్కరించారు.

### పెట్టుబడులపై జగన్ అండ్ కోవి

# అసత్య ప్రచారం

## మంత్రి సత్యకుమార్ ధ్వజం

## ఏపీ అసెంబ్లీ సమావేశాలకు జగన్ రావాలి

## వారి పార్టీ నేతలు లాగా తాము అవహేళనగా మాట్లాడం

## రప్పా రప్పా భాష మాట్లాడమని చెప్పుకొచ్చారు.

## జగన్ కూడా జైలుకు వెళ్లాల్సి వస్తోందని తెలిసే...

## సానుభూతి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారు



# భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి మాట్లాడుతున్నారు

- కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను చూసి జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిపోతోంది
- భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి జగన్ అండ్ కో మాట్లాడుతున్నారు
- జగన్ లాంటి రాజకీయం ఎప్పుడూ చూడలేదు
- జగన్ అండ్ కోపై మంత్రి పార్థసారథి ఫైర్




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను చూసి జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిపోతోందని విమర్శించారు. భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి జగన్ అండ్ కో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నిన్న జగన్ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఆయనలో - మిగతా3లో

# ఆంధ్రాలో క్రికెట్ రూపురేఖలు మారుస్తాం

-మొదటిపేజీ తరువాయి

సతీష్ బాబు మాట్లాడారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నామినేషన్లు ప్రక్రియ వైభవంగా ఆదివారం మంగళగిరిలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు 20 25 2028 కి సంబంధించి మూడు సంవత్సరాల పాటు కొనసాగే నూతన కార్యవర్గానికి నామినేషన్లు ప్రక్రియ జరిగింది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షునిగా విజయవాడ ఎంపీ కేసినేని శివనాత్ చిన్ని ప్రధాన కార్యదర్శిగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నామినేషన్లు దాఖలు చేశారు ఉపాధ్యక్షుడిగా బండారు నరసింహారావుఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ గా దండమూడి శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీగా చిత్తూరు జిల్లాకు చెందిన విజయ్ కుమార్ కౌన్సిలర్ గా దండు గౌర్ విష్ణు తేజ్ విశాఖపట్నం చెందిననామినేషన్లు దాఖలు చేశారుఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అన్ని స్థానాలకు ఒకే నామినేషన్లు దాఖలు కావడంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగే అవకాశం ఉంది ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది మంగళగిరిలోని ఆంధ్ర క్రికెట్ స్టేడియం నందు మాజీచీఫ్ ఎన్నికల కమిషనర్ ఆంధ్ర క్రికెట్ సంఘం ఎన్నికల అధికారి నిమ్మగడ్డ ప్రసాద్ అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించారు ఆదివారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పెద్ద ఎత్తున ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులతో కలిసివచ్చి తన ప్యానల్ అభ్యర్థులతో నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయకుమార్ కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గోవింద్ రెడ్డి కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి కార్యదర్శి రెడ్డి కర్నూలు జిల్లా మాజీ కార్యదర్శి రమేష్ బాబు, అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి మచ్చ రామలింగారెడ్డి కృష్ణాజిల్లా క్రికెట్అసోసియేషన్ అధ్యక్షులు ఈస్ట్ గోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి నెల్లూరు జిల్లాకు చెందిన భాను ప్రకాశ్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులు క్లబ్బు ల ప్రతినిధులు పాల్గొన్నారుఈ సందర్భంగా సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని రాబోవు రోజుల్లో ప్రణాళిక బద్ధంగా ప్రతిభ ఉన్న క్రికెటర్లను గుర్తించేందుకు ప్రత్యేక ప్రణాళికలను తయారుచేసి ముందుకెళ్తామని అన్నారు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఫోర్ ఏ పీ ఎల్ వైభవంగా నిర్వహిస్తామని ప్రతిభ ఉన్న క్రికెటర్లకు ఐపీఎల్ క్రికెటర్లుగా తయారు చేయడమే లక్ష్యంగా ఆంధ్ర క్రికెట్ సంఘం పని చేస్తుందని ఆంధ్ర ప్రీమియర్ లీగ్ లో రాణించిన క్రికెటర్లకు ఐపీఎల్ కు పంపించేందుకు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేశామని ఐపీఎల్ టీమ్లకు సంబంధించిన టాలెంట్ స్కోచ్ వారిని ఆహ్వానించామని ఇప్పటికే చాలా ఐపిఎల్ జట్లు వారి టాలెంట్ స్కోచ్ వారిని పంపించడానికి ఆమోదం తెలిపిందని సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్ర క్రికెట్ సంఘం మరోసారి అందరం ఐకమత్యంతో కలిసికట్టుగా చర్చించుకుని ఏకగ్రీవంగా ఎన్నికలు చేసుకున్నామని అందరి అభిప్రాయాలు సూచనలు తీసుకుని నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్ర క్రికెట్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడీ సభ్యులు అన్ని జిల్లాల కార్యదర్శిలు అధ్యక్షులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నామని సానా సతీష్ బాబు అన్నారు రాబోవు రోజుల్లో ఇదే స్ఫూర్తితో అందరము ఐకమత్యంగా ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తామని అందరి సలహాలు సూచనలు తీసుకుని ముందుకు వెళ్తామని అందరూ ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధికి సహకారం అందించాలని సానా సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు

# భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి మాట్లాడుతున్నారు

-మొదటిపేజీ తరువాయి

భయం బయట పడుతోందని ఎద్దేవా చేశారు. తాను ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేశానని.. జగన్ లాంటి రాజకీయం ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. ఆదివారం అమరావతి వేదికగా మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. గతంలో గెలిచినా, ఓడినా నాయకులు ప్రజా సమస్యలపై హుందాగా మాట్లాడేవారని.. వారు వ్యక్తిగత దూషణలను ప్రోత్సహించేవారు కాదని స్పష్టం చేశారు మంత్రి కొలుసు పార్థసారథి. జగన్ ఇందుకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి మండి పడ్డారు. జగన్ తన వ్యాఖ్యల ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. రౌడీలు, గంజాయి స్మగ్లర్లు, బెట్టింగ్ రాయుళ్ల ఇళ్లకు జగన్ వెళ్లడం పరామర్శా? ఎలా అవుతోందని నిలదీశారు. ఇలాంటి పరామర్శలు జగన్ చేయడం అంటే వైసీపీ ఉనికిలో ఉందని



చెప్పుకోవడానికే కదా? అని ప్రశ్నించారు. ప్రతివర్గాన్ని నిలబెట్టేలా కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని.. అందుకే రాజకీయ మనుగడకోసం జగన్ చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు మంత్రి కొలుసు పార్థసారథి. గతంలో కంటే రెట్టింపు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం అందజేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తమ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలే జగన్‌లో ఫ్రస్టేషన్‌కు కారణం కావచ్చని చెప్పుకొచ్చారు. ప్రజలను డైవర్ట్ చేసేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌తో జగన్ గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. ఈ నెలతో రూ.40 వేల కోట్లు కేవలం పింఛన్లపై తమ ప్రభుత్వం ఖర్చు చేసిందని వెల్లడించారు. 204 అన్నా క్యాంటీన్లు తెరిచామని, అన్నదాతల అకౌంట్లలో రూ.3,200 కోట్లు జమ చేశామని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఇప్పటి వరకు 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం, ఉచిత ఇసుకతో నిర్మాణ రంగాన్ని నిలబెట్టామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# విష్ణుకుమార్ రాజు వ్యూహాత్మక మౌనం

**విశాఖపట్టణం :** ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు.. విశాఖ నార్త్ ఎమ్మెల్యేగా పొత్తుల్లో భాగంగా రెండో సారి గెలుపొందారు. మనిషి ఎప్పుడు నెమ్మదిగా సైలెంట్ గా ఉన్నట్లు కనిపిస్తారు.. నోరు తెరిస్తే చాలు తనలో ఉన్న ఫైర్ ఒక్కసారిగా బయటికి వచ్చి ఎదుటి వ్యక్తికి మాటలతోనే చమటలు పట్టిస్తారు.. అలాంటి ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యే ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. సీరియస్ గా మాట్లాడటం కంటే సన్యాసం బెటర్ అంటూ వైరాగ్యంగా మాట్లాడుతున్నారంట.. అధికారం చేతిలో ఉన్నా ఏమీ చేయలేకపోతున్నామని తెగ ఇదై పోతున్నారంట.. ఇంతకీ వెటకారానికి పరాకాష్ట అయిన ఆయన మనసులో ఏముంది? ఎందుకు అధికారం కంటే సన్యాసమే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు? రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న బీజేపీ ఎమ్మె?ల్యే విష్ణుకుమార్‌రాజు. విశాఖపట్నం రాజకీయం రూటే సపరేటు.. ఇక్కడ రాజకీయాలు ఎప్పుడూ విభిన్నంగానే ఉంటాయి.. అక్కడ రాజకీయాలు ఎలా ఉంటే నాయకులు ఇంకా ఎలా ఉంటారో అర్థం చేసుకోవచ్చు.. రాజకీయాలకే రాజకీయాన్ని నేర్పే విశాఖ నార్త్ ఎమ్మెల్యే బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఒంటరి అయిపోయినట్లు ఫీల్ అవుతున్నారంట ఇప్పుడు.. విశాఖ నార్త్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న ఆయన గత కొంతకాలంగా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. వేదిక ఏదైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తనలో ఉన్న ఫైర్ ని పక్కన పెట్టేసి సైలెంట్‌గా గడిపేస్తున్నారు. రాజకీయ నాయకుడిగా బ్రహ్మాండమైన ఎమ్మెల్యే పదవి చేతిలో ఉంది.. అధికారం ఉంది కాబట్టి నియోజకవర్గంతో పాటు ప్రభుత్వంలోనూ చక్రం తిప్పొచ్చు.. కానీ విష్ణుకుమార్ రాజు అసలు అధికారమే లేదు అన్నట్లు వైరాగ్యంతో మాట్లాడుతూ కాషాయ పార్టీలోనూ, కూటమి ప్రభుత్వంలో ఉండడం కంటే కాషాయం కట్టేసి సన్యాసిగా మారిపోవడం బెటర్ అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారంట. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు. ప్రస్తుత ఏపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామి.. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి కలిసి పోటీ చేసినట్లే 2024 ఎన్నికల్లో కూడా జనసేనతో కలిసి పోటీ చేయడంతో ప్రభుత్వంలో భాగస్వాములు అయ్యారు బిజెపి ఎమ్మెల్యేలు.. 2014 ఎన్నికల్లో కూటమితో జట్టు కట్టిన సమయంలో విశాఖ నార్త్ నియోజకవర్గం నుంచి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా గెలిచారు.. తర్వాత కూటమి నుండి చంద్రబాబు బయటికి వచ్చేయడంతో పదవి ఉన్న ప్రయోజనం లేకుండా పోయింది విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకి .. 2019 ఎన్నికల్లో విష్ణుకుమార్ పొత్తులు లేకుండా బీజేపీ నుంచి పోటీ చేసినా విశాఖ నార్త్ నుంచి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చేతిలో పరాజయం పాలయ్యారు.. అధికారం ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి అనే ధోరణి. 2024 ఎన్నికల్లో మళ్లీ కూటమితో జతకట్టడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేగా విష్ణుకుమార్ రాజు అధికారాన్ని నిలబెట్టుకున్నారు.. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుండి అధికారం ఉండి ఏమి లాభం పవర్ చూపించలేనప్పుడు.. అధికారం ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అనే ధోరణి విష్ణు కుమార్ రాజులో స్పష్టంగా కనిపిస్తుందంట.. 2019 ఎన్నికల నాటి నుండి ఇప్పటి వరకు విశాఖ నార్త్ నియోజకవర్గం వైసీపీ నాయకుడిగా కొనసాగుతున్న కేకే రాజు



మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు ప్రస్తుత ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు.. నిన్న మొన్నటి వరకు కేకే రాజు విశాఖ నార్త్ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా మాత్రమే కొనసాగారు.. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఆ పార్టీలో ప్రమోషన్ పొంది ఇంకో మెట్టు ఎక్కారు.. 2019 ఎన్నికల తర్వాత దూకుడు పెంచిన కేకే రాజుని మళ్లీ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా చేయడంతో కట్టడి చేయాల్సింది పోయి, అధికార కూటమిలోని ఇతర నాయకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మండిపోతున్నట్లు కనిపిస్తుంది.. కేకే రాజును కట్టడి చేయలేని ఈ పదవి అధికారం ఎందుకు? దీనికంటే కాషాయం తీసుకుని రాజకీయ సన్యాసం తీసుకోవడమే బెటర్ అనే ధోరణిలో బహిరంగ వేదికలపైనే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు విశాఖ నార్త్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు తర్వాత భీమిలికి షిఫ్ట్ అయి విశాఖ నార్త్‌ను గాలికొదిలేశారు.. ఎమ్మెల్యేగా గెలవకపోలేయినా విశాఖ నార్త్ నియోజకవర్గం అనధికార ఎమ్మెల్యేగా కేకే రాజు నియోజకవర్గంలో తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజా సమస్యలను చూస్తూ నియోజకవర్గంలో తన బలమైన ముద్ర వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.. అప్పట్లో విశాఖ ఎయిర్‌పోర్టులో చంద్రబాబుని అడ్డుకున్న రాజు. కేకే రాజు ప్రస్తుతం అనధికారిక ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రాజు వైసిపి అధికారంలో ఉన్న సమయంలోనే విశాఖ పర్యటనకు వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబును విశాఖ ఎయిర్పోర్టులో అడ్డుకున్నారు? ఆ ఆందోళనకు నాయకత్వం వహించింది విశాఖ నార్త్ వైసీపీ నాయకుడు కేకే రాజు.. అంతేకాదు 2022లో విశాఖ వచ్చిన పవన్ కళ్యాణ్ ని సైతం వైసీపీ నాయకులు అడ్డుకున్నారు.. ఆ ఆందోళనకు ముందుండి నాయకత్వం వహించింది మళ్లీ కేకే రాజునే.. ఒక మాజీ ముఖ్యమంత్రిని మరో పార్టీ అధ్యక్షుడిని రెండుసార్లు విశాఖలో అడ్డుకుని అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఒక పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ప్రమోషన్ తో దూసుకుపోతూ ముందుకు వెళ్తున్న కేకే రాజు మీద ఎందుకు కేసులు పెట్టి అరెస్టు చేయడం లేదని బహిరంగంగానే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు..

రెండు పార్టీల అధినేతలను అడ్డుకున్న కేసులు ఉన్నా కూడా ఎందుకు ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ ఫీల్ అయిపోతున్నట్లు తెలుస్తుంది. కేకే రాజుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విష్ణుకుమార్. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ వేదికలపైన, పార్టీ వేదికల పైన విష్ణుకుమార్ రాజు ఓపెన్ అయిపోతూ కేకే రాజు మీద తీవ్రమైన విమర్శలు గుప్పిస్తున్నారు.. ప్రస్తుతం కూటమికి చెందిన ఇద్దరు అతిరథులకు గతంలో విశాఖ వచ్చినప్పుడు ఇబ్బంది పెట్టడానికి నాయకత్వం వహించిన కేకే రాజును అలా ఎందుకు వదిలేసారంటూ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ మధన పడిపోతున్నట్లు తెలుస్తుంది.. ముఖ్యంగా వైసిపి అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో పాటు ఇబ్బంది పడిన వారిలో ప్రస్తుత హోంమంత్రి అనిత కూడా ఉన్నారు? ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోం మంత్రి ముగ్గురు కూడా అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనుకుంటూ ఉంటే.. ఇంకా రాజకీయాల్లో అధికారం ఎందుకు అంటూ సన్నిహితులు దగ్గర విష్ణుకుమార్ రాజు వాపోతున్నారంట. విశాఖ నార్త్‌లో తనకు ఇబ్బందులు తప్పవని రాజు ఆందోళన. విశాఖ నార్త్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్నప్పుడే అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని, ఇప్పటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను అడ్డుకున్న కేకే రాజు 2024 ఎన్నికల తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నియమించడంతో కేకే రాజు పరపతి, దూకుడు పెరిగితే భవిష్యత్తులో విశాఖ నార్త్ నియోజకవర్గ నుండి ఆయనకు ఎదురు లేకుండా పోతుందని, అప్పుడు తనకు ఇబ్బందులు తప్పవని విష్ణుకుమార్ భావిస్తున్నారంట.. అంతుకే కూటమి భాగస్వామ్యపార్టీలు కేకే రాజును టార్గెట్ చేసి ఇబ్బంది పెట్టాలని డిమాండ్ చేస్తున్నారంట.. ముఖ్యంగా విశాఖ నార్త్ నియోజకవర్గం నుండి తనకు ఎదురు లేకుండా చూసుకోవాలంటే రాజకీయంగా బలంగా ఉన్న వైసిపి నాయకుడు కేకే రాజుని కట్టడి చేస్తే తప్ప భవిష్యత్తు ఉండదని ఆయన భావిస్తున్నారంట.. కేకే రాజు అరెస్ట్‌ని టార్గెట్‌గా పెట్టుకున్న విష్ణుకుమార్ రాజు. ఇప్పటికే లిక్కర్ కేసు తో పాటు ఇతర కేసుల్లో వైసిపి నాయకులను అరెస్టులు చేసి జైలుకు పంపిస్తున్న కూటమి ప్రభుత్వం ఎందుకు కేకే రాజు విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుంది అని సన్నిహితుల దగ్గర విష్ణుకుమార్ రాజు అంటున్నట్లు సమాచారం.. కేకే రాజు మీద ఉన్న అసంతృప్తిని బాహాటంగానే బయటపెడుతున్న విష్ణుకుమార్ రాజు ఆయన్ని అరెస్టు చేసేంతవరకు ఊరుకునేలాగా లేరు అని లోకల్ నాయకులు మాట్లాడుకుంటున్నారు.. కేకే రాజు విషయంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కాని.. అధికారం ఉండి ఏం ప్రయోజనం అధికారం కంటే కాషాయం కట్టి సన్యాసుల్లో కలిసిపోవడం బెటర్ అన్నట్లు విశాఖ నార్త్ బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భావిస్తున్నారంట..

## అన్నీ గుర్తు పెట్టుకుంటాం



**బాపట్ల:** రేపల్లె ఆసుపత్రిలో వైఎస్సార్‌సీపీ నేత వరికూటి అశోక్‌బాబు దీక్ష కొనసాగుతోంది. ఆయన్ను ఆదివారం.. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు పరామర్శించారు. అనంతరం అంబటి మీడియాతో మాట్లాడుతూ.. అశోక్ బాబు ఆరోగ్య పరిస్థితి ఇబ్బందికరంగా మారిందన్నారు. "రైతుల సమస్య పరిష్కారం అయ్యే వరకు నిరాహార దీక్ష విరమించనని అశోక్ బాబు అంటున్నారు. మూడు రోజుల నుంచి పచ్చి మంచినీళ్లు కూడా ముట్టకుండా దీక్ష చేస్తున్నారు" అని అంబటి రాంబాబు చెప్పారు. "వేమూరు నియోజకవర్గంలో రైతులంతా కలిసి కాలువలో గుర్రపు డెక్కతో తమ పడుతున్న ఇబ్బందిని అశోక్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. ఆయన కాలువలో గుర్రపు డెక్క తొలగించాలంటూ రెండు రోజులు పాటు అక్కడే దీక్ష చేశారు. అధికారులు స్పందించట్లేదు. కనీసం కాలువల్లో గుర్రపు డెక్క కూడా తీయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది. కాలువలో గుర్రపు డెక్క ప్రభుత్వం తొలగించాలి. ప్రభుత్వానికి చేతకాకపోతే గుర్రపు డెక్క తొలగించడానికి రైతులకు అవకాశం ఇవ్వాలి" అని అంబటి రాంబాబు అన్నారు. రేపల్లె టౌన్ సీఐ మల్లికార్జున రావు.. అశోక్‌బాబు పట్ల అమానుషంగా ప్రవర్తించాడు. అశోక్‌బాబు పట్ల అత్యంత దారుణంగా వ్యవహరించాడు. అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడిన అధికారులను కచ్చితంగా మేము గుర్తుపెట్టుకుంటాం" అని అంబటి రాంబాబు హెచ్చరించారు.

## పెట్టుబడులపై జగన్ అండ్ కోవి అసత్య ప్రచారం..



**తిరుపతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో వచ్చిన పెట్టుబడులపై జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులపైన సాక్షి ఛానల్‌లోనే చర్చ పెడితే చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. ఇవాళ(ఆదివారం) తిరుపతిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. తిరుపతిలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.2.5లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని, ప్రైవేట్ పరంగా రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఇలా పెట్టుబడులు పెడుతున్న సంస్థలకు తాము మళ్లీ ఏపీలో అధికారంలోకి వచ్చేస్తామని జగన్ అండ్ కో మెయిల్స్ చేయటం రాష్ట్రాన్ని దెబ్బతీయటానికి కాదా? అని ప్రశ్నించారు. ఏపీ మద్యం స్కాంలో ఎప్పుడు చూసినా జగన్ పక్కనే ఉన్న నేతలకు సంబంధించిన కోట్ల రూపాయలు బయటపడుతున్నాయని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన స్కాముల్లో ఆ పార్టీ నేతలు, అనుచరులు దొరికినప్పుడు సంబంధం లేదని అంటున్నారని... కోర్టుల్లో ఏడ్చి, బయటకు వచ్చిన తర్వాత అరుస్తున్నారని.. అద్భుతంగా నటిస్తున్నారని ఎద్దేవా చేశారు మంత్రి సత్యకుమార్ యాదవ్. జగన్ కూడా జైలుకు వెళ్లాల్సి వస్తోందని తెలిసే... సానుభూతి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. సొంత ఎంపీనే పోలీసులతో కొట్టించి, వీడియో కాల్‌లో చూసి జగన్ పైశాచిక ఆనందం పొందారని ధ్వజమెత్తారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలకు జగన్ రావాలని... వారి పార్టీ నేతలు లాగా తాము అవహేళనగా మాట్లాడమని తెలిపారు. రప్పా రప్పా భాష మాట్లాడమని చెప్పుకొచ్చారు. జగన్ నిర్భయంగా అసెంబ్లీకి రావాలని.. అక్కడ నిజాలు చెప్పాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు, పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కూటమి ప్రభుత్వంలో ఇస్తున్న వాటిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్ర వెలుగులు.

-మొదటిపేజీ తరువాయి



ప్రయాణ ఖర్చు కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఇక భోగాపురం విమానాశ్రయం పనులు వేగంగా పూర్తి కావస్తుండటంతో ఆచుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి... అక్కడ భూములు కొనుగోలు చేయలేని పరిస్థితి. అనేక రియల్ ఎస్టేట్ సంస్థలు వెలిశాయి. వెంచర్లు వేయడంతో చకచక అమ్ముడుపోయాయి. దీంతో పాటు తే భోగాపురం విమానాశ్రయం రాకతో చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఏపీ స్కూబా డైవింగ్ సంస్థకు చింతపల్లి తీరంలో టూరిజం కాటేజీలను కేటాయించారు. ఈ మేరకు కాటేజీల పునర్నిర్మాణం జరుగుతోంది.నాలుగున్నర ఎకరాల్లో దీనిని చేపట్టారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక శాఖకు 80 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ 80 ఎకరాల భూమిలో.. ఒబెరాయ్ సంస్థకు 40 ఎకరాలు.. మై కేర్ సంస్థకు 40 ఎకరాలు చొప్పున ఇచ్చారు. వీటికి తోడుగా ఫైవ్ స్టార్ హోటల్స్ కూడా రానున్నాయి. భోగాపురం, భీమిలి మండలాల్లో ఏర్పాటు అవుతున్నాయి. జీఎంఆర్ సంస్థ 500 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఆనుకుని ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించనుంది.వంద కోట్ల రూపాయలతో ఓ ప్రైవేట్ బీచ్ ఫ్రంట్ రిసార్ట్ నిర్మాణం కూడా మొదలైంది. దాదాపుగా రూ.150 కోట్లతో ఎయిర్‌పోర్ట్ దగ్గర కన్వెన్షన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. ఇప్పటికే తాజ్ హోటల్‌ను భీమిలి మండలంలో నిర్మించాలని నిర్ణయించడంతో ఇక ఇక్కడ అభివద్ధిని ఆపడంఎవరి తరమూ కాదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఒకవైపు 16వ జాతీయ రహదారి ఉండటం, మరోవైపు అందమైన, అందర్ని ఆకట్టుకునే సముద్రతీరం కూడా ఉండటంతో అదనపు ఆకర్షణగా మారనుంది. వీఎంఆర్‌డీఏతో పాటు ప్రభుత్వ శాఖలు ప్రయాణికులు సులువుగా చేరుకోవడానికి వీలుగా పదిహేను లింక్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. విశాఖపట్నం తీర రోడ్డును కూడా ఆరు వరుసలుగా విస్తరించాలని భావిస్తున్నారు.దీంతో పాటు భోగాపురం విమానాశ్రయం దగ్గర వంద ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది ప్రభుత్వం. భోగాపురంతో పాటుగా ఆనందపురం, భీమిలి, పూసపాటిరేగ, తగరపువలస వంటి ప్రాంతాల్లో టౌన్‌షిప్‌ల నిర్మాణానికి రియల్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందడనడంలో అతిశయోక్తి లేదు.

# మళ్లీ హత్యలు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నావా ప్రకాష్ రెడ్డి

- అలాంటి ఆలోచనలు మానుకో ప్రకాష్ రెడ్డి.. జాగ్రత్తగా ఉండు
- చరిత్రను వక్రీకరించి రెచ్చగొడుతున్నావ్.. పరిటాల సునీత ఆగ్రహం
- నీలాగా మీ అధినేతకు, మీ ఛానల్ కు విలువలు - విశ్వసనీయతలు లేవు

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 3:** గతంలో ఎన్నడూ లేని విధంగా రాప్తాడు నియోజకవర్గం ప్రశాంతంగా ఉండడం తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి ఇష్టం లేదని ఏదో విధంగా గొడవలు సృష్టించి హత్యలు జరిగితే రాజకీయంగా తన పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్నారని 20సంవత్సరాల పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రకాష్ రెడ్డి బహిరంగంగా మాట్లాడుతున్నారంటే.. మళ్లీ హత్యలు చేసేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 20ఏళ్లు జైలులో ఉండాలంటే హత్యలు చేసే వెళ్లాలి.. అలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే మానుకొని జాగ్రత్తగా ఉండు ప్రకాష్ రెడ్డి అంటూ హెచ్చరించారు. మేము నీలాగా ఆలోచిస్తే.. నువ్వు ఇంత స్వేచ్ఛగా మాట్లాడగలుగుతావా అని ప్రశ్నించారు. గతంలో జరిగిన చరిత్రను వక్రీకరిస్తూ... మీ పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతున్నావంటూ మండిపడ్డారు. పరిటాల రవి తన ప్రాంతానికి ఏం చేశారు.. ప్రజలకు ఎలాంటి పరిస్థితుల్లో అండగా నిలిచారన్నది ఎవర్నడిగినా చెబుతారన్నారు. నువ్వు చేసిన పాపాలు పండాయని.. జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మా ప్రభుత్వంలో అంతా చట్ట ప్రకారం ఉంటుంది కాబట్టే.. నీ జైలు బాటకు కాస్త సమయం పడుతోందన్నారు. మేము నీలా అధికారాన్ని అడ్డం పెట్టుకుని.. దౌర్జన్యాలు, దోపిడీలు చేయలేదన్నారు. నన్ను చూసి ప్రజలు, టీడీపీ నాయకులు భయపడటం లేదని.. తప్పు చేసి నీలాగా తప్పించుకుని తిరుగుతున్న వారే భయపడుతున్నారన్నారు. తప్పులు చేసి, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడే వారికి ఎప్పటికీ నేను నా కుమారుడు సింహస్వప్నమేనని.. ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. అది మాకు పరిటాల రవి నుంచి వారసత్వంగా వచ్చిందన్నారు. మేము ఎవర్నైనా బెదిరించి ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. రైతుల గురించి ప్రేమ ఒలకబోస్తున్న నువ్వు ఐదేళ్లలో ఎందుకు పేరూరు ప్రాజెక్టు విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని నిలదీశారు. రాక్రీట్ సంస్థ ద్వారా పేదలు, ప్రభుత్వ సొమ్ము దోపిడీ చేసి.. ఇప్పుడు తగుదనమ్మా అంటూ బయలుదేరావని విమర్శలు చేశారు. ఇప్పటికైనా హత్యా రాజకీయాలు, రెచ్చగొట్టే చర్యలు మానుకుని.. ప్రజలకు ఏం చేస్తున్నామన్న దానిపై మాట్లాడితే బాగుంటుందని సునీత హితవు పలికారు. మహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా..మాట్లాడితే విలువలు - విశ్వసనీయత అనే జగన్ రెడ్డి ఒక మహిళా ఎమ్మెల్యేను సభ్య సమాజం తలదించుకునేలా ఒక వ్యక్తి మాట్లాడితే.. అతన్ని పరామర్శించేందుకు నెల్లూరు జిల్లాకు వెళ్లారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని ఎందుకు పరామర్శించేందుకు వెళ్లావో సూటిగా సమాధానం చెప్పగలవా అంటూ నిలదీశారు. పైగా అక్కడికి వెళ్లి నిస్సిగ్గుగా ప్రభుత్వంపై నిందలు వేసిన జగన్ రెడ్డి తీరు చూసిన మహిళలు అసహ్యించుకున్నారన్నారు. మహిళలను గౌరవించలేని వైసీపీ పార్టీని చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారని.. ఒక్క సారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లి మీద వేసిన కేసులో విజయం సాధించిన వీరుడు లా కనీసం మానవత్వం



లేకుండా ప్రచారం చేసుకుంటున్న నీకు విలువలు, విశ్వసనీయత ఉన్నాయా అని నిలదీశారు. సాక్షి పత్రికలో వస్తున్న వార్తలు చూస్తుంటే జనం అసహ్యించుకుంటున్నారని.. ఇది విలువలు గురించి మాట్లాడే భారతి రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. బంగారుపాళ్యంలో రైతుల కష్టం మామిడి కాయలు దొంగలించి, తొక్కించిందే చాలక మద్దతు ధర లేక రైతులు పారబోశారంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించినా, ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నా, మద్యం కుంభకోణంలో వైసీపీ నాయకులు అడ్డంగా నోట్ల కట్టలతో దొరికినా, అరాచకాలతో ఐదేళ్లు వైసీపీ నేతలు పేట్రేగిపోయినా ఒక్క రోజైనా మీ పత్రికలో వార్త వచ్చిందా అంటూ నిలదీశారు. అసలు జగన్ రెడ్డి మొదలుకొని ఆ పార్టీకి సంబంధించిన కరపత్రిక సాక్షి వరకు ఆ పార్టీలో వారికి ఎవరికీ విలువలు, విశ్వసనీయత లేవని సునీత అన్నారు...

## సెమీఫైనల్స్ చేరిన అనంతపురం పోలీస్, రైల్వే ఇంజనీర్స్





- బ్యాటింగ్ లో రాణించిన నరేష్, శివ, రమేష్, రేవంత్
- బౌలింగ్ లో రాణించిన ఖాదర్ బాషా, శ్రీధర్, విష్ణు

FVF EMPLOYEES PREMIER LEAGUE 2024
A.P. VETERANS CRICKET ASSOCIATION
APVCA
A.P. VETERNAS CRICKET ASSOCIATION
ANANTHAPURAMU (AP)







**అంకుశం స్పోర్ట్స్ అనంతపురం ఆగస్టు 03:** ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ సెమీఫైనల్స్ కు చేరిన అనంతపురం పోలీస్, రైల్వే ఇంజనీర్స్ జట్లు. ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ రెండో రౌండ్ క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ లు ఈ రోజు అనంత క్రీడా మైదానంలో జరిగాయి ఉదయం కసాపురం దేవస్థానం, అనంతపురం పోలీసు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో అనంతపురం పోలీసు జట్టు 25 పరుగులతో విజయం సాధించి సెమీఫైనల్స్ కు చేరుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం పోలీసు 20 ఓవర్లలో 195/3 పరుగులను చేశారు. అనంతపురం పోలీసు బ్యాటర్లు నరేష్ (53) అర్ధ సెంచరీ సాధించాడు బాబు (37), జగన్ (30), రఘు (16), ప్రభు (16) పరుగులు చేశారు. కసాపురం బౌలర్లు హరి, లాలూ చెరో ఒక్క వికెట్ తీశారు. కసాపురం దేవస్థానం 20 ఓవర్లలో 170/7 పరుగుల చేసి ఓటమి పాలయ్యారు శివ (87) అర్ధ సెంచరీ వృథా అయింది. హరి (25), లాలూ (13) పరుగులు తీశారు. అనంతపురం బౌలర్లు ప్రభు 2, విష్ణు, షఫీ జగన్ ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

**రైల్వే ఇంజనీర్స్ వర్సెస్ పంచాయతీ రాజ్**

ఆర్డీటీ క్రీడా మైదానంలో రైల్వే ఇంజనీర్స్ పంచాయతీ రాజ్ మ్యాచ్ లో రైల్వే ఇంజనీర్స్ జట్టు 6 వికెట్లతో విజయం సాధించి సెమీఫైనల్స్ కు చేరింది టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంచాయతీ రాజ్ జట్టు 20 ఓవర్లలో 143/7 పరుగులు తీశారు రేవంత్ (68) అర్ధ సెంచరీ సాధించాడు సాంబ (20) సుధాకర్ (13) పరుగులు తీశారు. రైల్వే ఇంజనీర్స్ బౌలర్లు ఖాదర్ బాషా 3 వికెట్లు, శ్రీధర్ 2 వికెట్లు నాగరాజు 1 వికెట్ తీసుకున్నారు రైల్వే ఇంజనీర్స్ 16.4 ఓవర్లలోనే 144 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి సునాయాసంగా విజయం సాధించింది రమేష్ (46), శీన (23) నాగరాజు (19) శ్రీధర్ (16) పరుగులు తీశారు. రేవంత్, సుధాకర్, కిరణ్ ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారమే మా ధ్యేయం..

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 3:** గ్రామాల సమస్యలను పరిష్కారవంతుగా పరిష్కరించడమే మా ధ్యాయమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో గ్రామస్తులతో కలిసి పర్యటించారు. అక్కడ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలపై వారు ఆరా తీశారు. ఈ గ్రామంలో సిసి రోడ్ల కొరత మౌలిక సదుపాయాలపై గ్రామస్తుల యొక్క విన్నపాలను వారు స్వయంగా స్వీకరించారు. తప్పకుండా ఈ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా పరిష్కరించే దిశగా తాను చర్యలు వెంటనే చేపడుతానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. మాజీ జడ్పీ అధ్యక్షులను పరామర్శబీబీబీ మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామానికి చెందిన మాజీ జడ్పీ అధ్యక్షులు చిగిచెర్ల ఓపిరెడ్డి ఇటీవల మోకాళ్ళ నొప్పికి చికిత్స పొందుతూ ఇంటికే పరిమితమయ్యారు. సమాచారాన్ని అందుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక్క మధుసూదన్ రెడ్డి స్వయంగా ఓపిరెడ్డి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మండల స్థాయి కబడ్డీలో ద్వితీయ స్థానం పొందిన గొట్లూరు విద్యార్థుల ప్రతిభ. హెడ్మాస్టర్ జగన్నాథం



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 3:** ఆర్డీటీ సంస్థ ధర్మవరం వారు స్థానిక ఆడిటింగ్ స్టేడియంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు జూలై 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించిన టోర్నమెంటులో ఫైనాన్స్ నందు కొత్తపేట మున్సిపల్ హై స్కూల్ వర్సెస్ జడ్పీహెచ్ఎస్ గొట్లూరు మధ్య జరిగిన పోటీలలో గొట్లూరు జట్టు రణరత్ ద్వితీయ స్థానంలో నిలిచింది అని హెడ్మాస్టర్ జగన్నాథం తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెడ్మాస్టర్ తో పాటు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ తోటి విద్యార్థులు ,తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## యుద్ధ ప్రాతిపదికన తాగునీటి పైప్ లైన్ మరమ్మతులు

- మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- గ్రామాలకు తాగునీటి సరఫరా పునఃప్రారంభం





**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 3:** రాప్తాడు నియోజకవర్గం లోనిఅనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియం వద్ద తాగునీటి పైప్ లైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆర్.డబ్ల్యూఎస్, నేషనల్ హైవే, పోలీసు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది రెండు రోజుల పాటు శ్రమించి ఈ పనులను పూర్తి చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని చియ్యేడు, ఆకుతోటపల్లి, ఎస్కేయూనివర్శిటీ, ఇటుకలపల్లి, చిన్నకుంట, కృష్ణంరెడ్డిపల్లి గ్రామాలకు సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ ద్వారా నీరు సరఫరా అవుతోంది. అయితే ఆర్డీటీ స్టేడియం వద్ద ఈ తాగునీటి పైప్ లైన్ పగిలింది. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా గ్రామస్థులకు తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని సమాచారం అందించారు. వెంటనే అధికార యంత్రాంగాన్ని మొత్తం రంగంలోకి దింపారు. పైప్ లైన్ పనులు భారీ యంత్రాలతో చేయాల్సి ఉండటం.. అందునా బెంగళూరు, చెన్నై హైవేల మార్గం కావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఉంటుందని భావించారు. అందరికీ ముందస్తు సమాచారం అందించి గత నెల 26న అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వారం రోజుల లోపు ట్రాఫిక్ సమస్య లేకుండా మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం 7గంటల నుంచి పనులు ప్రారంభించారు. అనంతపురం నగరం నుంచి పంగల్ రోడ్డు వైపు, పంగల్ రోడ్డు నుంచి అనంతపురం నగరం వైపు వాహనాలు రాకుండా ట్రాఫిక్ మళ్లించారు. వాహనాలన్నీ రాప్తాడు మీదుగా అనంతపురం వచ్చేలా చూశారు. శనివారం సాయంత్రం 7గంటల నుంచి తెల్లవారుజామున 2గంటల లోపు ఒక దశ మరమ్మతులను పూర్తి చేశారు. అప్పటి నుంచి కృష్ణంరెడ్డి పల్లి, చియ్యేడుకు నీరు పంపింగ్ ప్రారంభించారు. ఆ తర్వాత మరమ్మతులను ఆపకుండా కొనసాగిస్తూ.. ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు పూర్తి చేశారు. అప్పుడు ఆకుతోటపల్లి, చిన్నపల్లి, ఎస్కేయూనివర్శిటీకి, ఇటుకలపల్లికి నీరు పంపింగ్ ప్రారంభించారు. ఈ పనులను రెండు రోజుల పాటు ఎమ్మెల్యే పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం స్వయంగా అక్కడికి వెళ్లి పైప్ లైన్ ను పరిశీలించారు. అన్ని గ్రామాలకు నీరు సక్రమంగా సరఫరా అవుతోందా లేదా అన్నది ఆరా తీశారు. భవిష్యత్ లో పైప్ లైన్ భద్రత గురించి అధికారులను ఆరా తీశారు. మరోసారి ఇలాంటివి జరగకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ ఇబ్బంది వచ్చే అవకాశం ఉందని తెలిసినా.. ముందస్తుగానే పనులు చేపట్టాలన్నారు. రెండు రోజుల పాటు ప్రజలకు, వాహనదారులకు కొంత వరకు అసౌకర్యం ఏర్పడిందని.. మరమ్మతు పనుల దృష్ట్యా వారు కూడా అర్థం చేసుకోవాలని కోరారు...

## కనమనేని పెద్ద కొండన్న కు ఘనంగా నివాళులు

- అనాధ ఆశ్రమం లో అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 3:** ధర్మవరం కూరగాయలు మార్కెట్ కు చెందిన కనమనేని పెద్ద కొండన్న మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన మిత్రులు,కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో ఆనాధలు, వృద్దులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో కనమనేని కుటుంబ సభ్యులు సతీ మణి శ్రీ మతి కె. వెంకటమ్మ, పెద్ద కొండన్న, చిన్న కొండన్న, రమాదేవి, సరిత చిన్నా, చిన్ను కొండా హర్షిత్, కొండా సచిత్, మణి, మహా లక్ష్మి, సారంగా, మునిరత్నం, రూపేష్ కుమార్, సాయి వందన, రంగస్వామి రమేష్ ప్రసాద్, నీతు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## మాలేగావ్ పేలుళ్లు కాంగ్రెస్ కుట్ర మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్

**ఇంటర్నెట్‌డెస్క్:** మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన భాజపా మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ ఆదివారం భోపాల్ చేరుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 2008 మాలేగావ్ పేలుళ్లు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రగా అభివర్ణించారు. పార్టీ ఓటు బ్యాంకును సంతృప్తి పరచడానికి, ఈ కేసులో భాజపాను ఇరికించడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఈ కేసును దేశద్రోహం కింద విచారించాలని డిమాండ్ చేశారు. ఆనాటి పేలుళ్లకు భాజపాను కారణంగా చూపాలని ప్రయత్నాలు చేసిన వారికి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని అన్నారు. కాంగ్రెస్‌వి మతతత్వ రాజకీయాలని.. ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసుల్లో ఇరికించి.. జైళ్లలో హింసించేవారని ఆరోపించారు. మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన అనంతరం శనివారం ప్రజ్ఞా ఠాకూర్ మాట్లాడుతూ.. కేసు విచారణ సమయంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్లు చెప్పాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆమె ఆరోపించారు. అయితే అవన్నీ అబద్ధాలు కావడంతో తాను ఏమీ చెప్పలేదన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్

# యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

**అంకుశం న్యూస్ ప్రకాశం ఆగస్టు 3:** ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణమునందు గత కొద్ది రోజులుగా ఆల్కహాల్ కు అలవాటు పడి నడవలేని స్థితిలో ఆకలి అని అరవడానికి నోరు లేక వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ దీనాఅవస్థలో స్థానిక గ్రంథాలయం ముందు భాగాన మలమూత్రాలకు వెళ్లలేక అవస్థ పడుతూ ఉన్నదగ్గరే గుడ్డల్లోనే మలమూత్రాలు వదిలే వాడు కొద్ది రోజులకు దుర్గంధం ఎక్కువైపోయిందని విమర్శించేవారు ఎక్కువయ్యారు ఆదరించాలనే ఆలోచన ఎవరికీ పట్టలేదు అక్కడ ఉన్న చిరు వ్యాపారస్తులకు గ్రంథాలయానికి వచ్చేవారికి దుర్గంధం వెదజల్లుతూ ఉండేది అటువంటి సమయంలో స్థానికులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ కు చెప్పండి అని ఆమెకు సలహా ఇచ్చారు గ్రంథాలయ పాలకురాలు ప్రసన్నకుమారి వెంటనే అందరివాడు బి యస్ నారాయణరెడ్డి కి చెప్పడం జరిగింది మానవత్వంతో స్పందించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్న వ్యక్తిని మానవత్వంతో ఆదుకోల్సింది పోయి ఆయన గతం గురించి విమర్శించడంలోనే ప్రజలు మునిగిపోయారు ఆ విధంగా ఆలోచించటం మంచిది కాదన్నారాయన మనిషికి సరి అయిన ఆలోచన లేకపోతే ఎవరి పరిస్థితి అయినా ఆఖరి రోజులో ఇంతే గతి పడుతుందని బాధను వ్యక్తం చేశారు. శుక్రవారంరోజు వాట్సాప్ గ్రూపులలో అతని యొక్క వివరాలు తెలపాలనిపెట్టగా వారిది గిద్దలూరు ఒకనాడు బాగా ఉన్నవారు ప్రస్తుతం ఆయనకి ఎవరూ లేరు అని స్థానికులు తెలుపగా ఆదివారం రోజు మున్సిపాలిటీ కమిషనర్, మరియు సిబ్బంది సహకారంతో దుర్గంధ స్థితిలో ఉన్న వ్యక్తి మురికి బట్టలు తొలగించి తల గడ్డము చక్కగా శుభ్రం చేసి కడప జిల్లా శ్రీ అవధూత కాశినాయన మండలం ఓబులాపురం దగ్గరలోని వివేకానంద సేవాశ్రమంలో రామకృష్ణారెడ్డి అనుమతితో గలిబిలి ప్రసాదును చేర్పించడం జరిగినది స్థానికులు గలిబిలి ప్రసాద్ కు చేసిన సేవ చూసి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారిని అభినందించారు పదికాలాలు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఆయన స్నేహితులు చుట్టుపక్క వారు ఆర్థిక సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని నారాయణరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కాపురం శానిటరీ అధికారి టపావళి మున్సిపల్ సిబ్బంది ఓబయ్య, ప్రసాదు, మూగన్న గ్రంథాలయం అభివృద్ధి కమిటి అధ్యక్షులు రామిరెడ్డి పాల్గొన్నారు.



## అనంతలో 04న కలెక్టరేట్ లో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 03:** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

- అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**: ఈనెల 04వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**



ఈనెల 04వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- నేడు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) నిర్వహణ
- సోమవారం ఉదయం 9.30 నుంచి 1.00 గంట వరకు పిజిఆర్ఎస్
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఆగస్టు 03 :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) ను ఈ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS)' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## ఇంద్రకీలాద్రి పై అమ్మవారిని

# దర్శించుకున్న ఎం.పి కేశినేని శివనాథ్



- జన్మదినం సందర్భంగా దేవాలయాల సందర్శన
- కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు



**అంకుశం ప్రతినిధి విజయవాడ : ఆగస్టు 3:** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తన జన్మదినం సందర్భంగా ఇంద్రకీలాద్రి పైన కనకదుర్గ అమ్మవారిని, శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం లో వినాయక స్వామిని ఆయన సతీమణి జానకి లక్ష్మీ, కుమారుడు వెంకట్, కుమార్తె స్నిగ్ధలతో ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. ఈ రెండు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. ఎంపి కేశినేని శివనాథ్ కు కనకదుర్గమ్మ ఆలయ ఈ.వో వి.కె శీనా నాయక్ స్వాగతం చెప్పగా, మంగళ వాయిధ్యాల తో ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్చారణ తో ఆహ్వానం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఎంపి కేశినేని శివనాథ్ ను ఆయన సతీమణి జానకీ లక్ష్మిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేయగా, ఆలయ ఈ.వో వి.కె శీనా నాయక్ అమ్మవారి చిత్రపటాన్ని కేశినేని శివనాథ్ దంపతులకు అందజేశారు. ఆ తర్వాత కెనాల్ రోడ్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలోని వినాయకుడిని ఎంపీ కేశినేని శివనాథ్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. ఆ భగవంతుడి దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటూ అభివృద్ధి పథంలో పయనించే విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించినట్లు ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు.

## చంద్రబాబు మోసాలు జనంకు వివరించండి

బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం.

మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్





**అంకుశం న్యూస్ పెనుగొండ ఆగస్టు 3 :**కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా జనంకి చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని ప్రజలను చైతన్యవంతులు చేయాలని వైఎస్ఆర్సిపి సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు చంద్రబాబు నాయుడు నిత్యం ప్రజలకు మోసం చేస్తూ అధికారంలోకి రావడమే లక్ష్యంగా అనేక హామీలు ఇచ్చి ఎన్నికల తరువాత వాటిని నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేస్తూ తన రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఉషశ్రీ చరణ్ ఆరోపించారు. పెనుకొండ అర్బన్ లోని ట్యాంక్ సర్కిల్, పరిగి మండలం బీచగానిపల్లి గ్రామం, సోమందేపల్లి మండలం చాలుకూరు, కేతగాని చెరువు పంచాయతీలలోని బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో "RecallingChandrabauManifesto శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ ఆవిష్కరించారు. సూపర్ సిక్స్ పథకాలంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మరియు రైతులకు ఏ ఒక్క పంటకు నష్టపరిహారం చెల్లించలేని చేతకాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారుఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ మండలాల ప్రజా ప్రతినిధులు, మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు చేరిన ఆపరేషన్ అఖల్



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాదుల అంతుచూసేందుకునే భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ అఖల్ మూడో రోజుకు చేరింది. ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు ఆరుగురు ముష్కరులు హతమయ్యారు. ఓ జవాన్ గాయపడ్డారు. ఆపరేషన్ అఖల్ శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. కుల్గాం జిల్లాలోని అఖల్ అటవీ ప్రాంతంలో టెర్రరిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు ఆగస్టు 1న గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య శనివారం రోజంతా కాల్పులు కొనసాగాయాయి. ఈ సందర్భంగా ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. మరోవైపు ముష్కరుల కాల్పుల్లో సీఆర్‌పీఎఫ్ జవాన్ గాయపడ్డారు. మృతులు ఉగ్రవాదులు నిషేధిత లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందినవారని అధికారులు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి టీఆర్ఎఫ్ బాధ్యత వహించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించారు.

## ఆయనకు ఏమైనా కారణాలుండొచ్చు



**దిల్లీ:** ఓ వైపు భారత్‌ను మిత్రదేశం అంటూనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీ (నిర్వీర్యమైన ఆర్థిక వ్యవస్థ)లను మరింత దిగజార్చుకోనీయండంటూ వ్యాఖ్యానించారు. వీటిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలను రాహుల్ సమర్థించడంపై ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ..కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు మద్దతివ్వడానికి రాహుల్‌కు మరేమైనా కారణాలు ఉండొచ్చన్నారు. అయితే, రాహుల్ అభిప్రాయంపై తాను ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదన్నారు. భారత్- అమెరికా సంబంధాలపై థరూర్ మాట్లాడుతూ.. వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా వాషింగ్టన్ న్యూదిల్లీకి చాలా ముఖ్యమైందన్నారు. ఎందుకంటే భారత్ నుంచి అమెరికాకు దాదాపు 90 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అవుతున్నాయన్నారు. ఇరుదేశాల మధ్య సముచిత వాణిజ్య ఒప్పందం కుదిరేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా ఇటీవల థరూర్‌కు కాంగ్రెస్ పార్టీకి మధ్య అభిప్రాయభేదాలు తెరపైకి వస్తున్నాయి. ఆయన వ్యవహార శైలిపై సొంత పార్టీలో అసంతృప్తి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాహుల్‌పై థరూర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత నుంచి దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు పెనాల్టీలు విధించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్యం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. ఇరు దేశాలు ఆర్థికవ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఆయన వ్యాఖ్యలను సమర్థించారు. దీనిపై భారత ప్రధాని మోదీ ఘాటుగా స్పందించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందన్నారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు.